# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు






ప్రచురణ : జగిత్యాల   సంపుటి : 05   సంచిక : 347   పేజీలు : 04   వెల రూ. 2   గురువారం   30 - 07 - 2026


## కాళేశ్వరం నీరు వాడకుండానే

# రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి

- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రాజెక్టు నిర్మాణంలో తీవ్ర లోపాలున్నాయని ఉత్తమ్ ఆరోపణ
- మేడిగడ్డ-అన్నారం బ్యారేజీలపై ఆందోళన వ్యక్తం
- సిడబ్ల్యూపిఆర్సీ, ఎన్‌డిఎస్ఎ నివేదికలతో లోపాలు వెలుగులోకి వచ్చాయని వెల్లడి
- ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు లేఖ
- ధాన్యం కుంభకోణంలో బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి
- ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని స్పష్టం



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి చుక్క కూడా వాడకుండా భారతదేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో - మిగతా 2 లో



## తెలంగాణలోని బొగత జలపాతం ఉగ్రరూపం.. సందర్శన నిలిపివేత

- వాయుగుండం ప్రభావంతో ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు
- ఉద్ధృతంగా ప్రవహిస్తున్న బొగత జలపాతం
- పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టిన అధికారులు

**హైదరాబాద్ :** వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని ఉత్తర జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా - మిగతా 2 లో

## రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది



- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత
- టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న
- ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న - మిగతా 2 లో

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

- విపక్షాల నినాదాల మధ్య ఆమోదం
- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా



**ఢిల్లీ :** యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'వుయ్ వాంట్ జస్టిస్' అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. - మిగతా 2 లో

## 'క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్' మొక్కకు పవన్ నామకరణం



- 'క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్'... అద్భుత సుగంధ పరిమళాలు వెదజల్లే మొక్కకు పవన్ నామకరణం
- తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన మొక్క
- టక్రోటన్ ఉబ్బలమడుగుయెన్సిస్టగా నామకరణం చేసిన పవన్ కల్యాణ్
- తిరుపతి జిల్లా ఉబ్బలమడుగు జలపాతం సమీపంలో ఆవిష్కరణ
- అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతిగా వర్గీకరించిన పరిశోధకులు

**అమరావతి :** తూర్పు కనుమల్లో తాజాగా గుర్తించిన ఒక అరుదైన మొక్క జాతికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ-పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. తిరుపతి జిల్లాలోని సుప్రసిద్ధ ఉబ్బలమడుగు జలపాతం సమీపంలో ఈ మొక్కను కనుగొన్న - మిగతా 2 లో



## ఆగస్టు 17 నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ సేవలు

- ఆగస్టు 17 నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ నుంచి వాణిజ్య విమాన సేవలు
- విశాఖపట్నం సివిల్ ఎన్‌క్లేవ్‌లో విమాన కార్యకలాపాలకు ముగింపు
- కొత్త విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం
- ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**విశాఖపట్నం :** విశాఖపట్నం విమానయాన చరిత్రలో ఒక శకం ముగిసి, కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. ఆగస్టు 17వ తేదీ నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో వాణిజ్య విమాన - మిగతా 2 లో

## ప్రపంచంలో నాలుగో అత్యంత బలహీనమైన పాస్‌పోర్ట్‌గా పాకిస్థాన్

- హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో పాకిస్థాన్‌కు 101వ ర్యాంక్
- కేవలం 29 దేశాలకు మాత్రమే వీసా లేకుండా ప్రయాణించే సౌకర్యం
- ఈ జాబితాలో భారత్ 81, చైనా 60వ స్థానంలో ఉన్నాయి
- ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌గా సింగపూర్ అగ్రస్థానం




**ఢిల్లీ :** అంతర్జాతీయంగా పాకిస్థాన్ మరోసారి తీవ్ర అప్రతిష్ఠను మూటగట్టుకుంది. ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన పాస్‌పోర్ట్‌లు - మిగతా 2 లో




## తైవాన్ పారిశ్రామిక ప్రతినిధులతో

# చంద్రబాబు, లోకేశ్ భేటీ

- ఏపీలో పెట్టుబడులకు తైవాన్ ఆసక్తి
- చంద్రబాబు, లోకేశ్ తో దిగ్గజ కంపెనీల ప్రతినిధుల భేటీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తో వేర్వేరుగా భేటీ అయిన తైవాన్ పారిశ్రామిక ప్రతినిధులు
- ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ రంగాలపై ప్రధానంగా చర్చలు
- రాష్ట్రంలో పారిశ్రామిక అనుకూల విధానాలను వివరించిన ముఖ్యమంత్రి
- ఏపీ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలపై కీలక ఒప్పందాలు
- తయారీ, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారానికి అంగీకారం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తైవాన్‌కు చెందిన పలు దిగ్గజ కంపెనీలు ఆసక్తి చూపాయి. ఈ మేరకు తైవాన్ పారిశ్రామిక ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ లతో వేర్వేరుగా సమావేశమైంది. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఐటీ, అధునాతన తయారీ రంగాల్లో ఏపీతో భాగస్వామ్యం పెంచుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్‌క్యూ, సీటీబీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, శాండ్ సన్, జిలీ కన్‌స్ట్రక్షన్స్ వంటి పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు అందుబాటులో ఉన్న సానుకూల వాతావరణాన్ని వారికి వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పోర్టులు, విమానాశ్రయాలు, పటిష్టమైన రోడ్డు, రైలు మార్గాల ద్వారా బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను రాష్ట్రం కలిగి ఉందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై తమ ప్రభుత్వం ప్రత్యేక - మిగతా 2 లో

# నంది మేడారం పంప్‌హౌస్‌లో నాలుగు బాహుబలి పంపులు ప్రారంభం




**కరీంనగర్, జూలై 29 (ప్రజా మంటలు) :** కాళేశ్వరం ద్వారా 12,600 క్యూసెక్కుల నీటి ఎత్తిపోతలు ఎడతెరిపి వర్షాల నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు లింక్-2 పరిధిలోని పెద్దపల్లి జిల్లా నంది మేడారం పంప్‌హౌస్‌లో నాలుగు బాహుబలి పంపులను అధికారులు బుధవారం ప్రారంభించారు. ఒక్కో పంపు ద్వారా 3,150 క్యూసెక్కుల చొప్పున మొత్తం నాలుగు పంపులతో 12,600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు. నంది మేడారం పంప్‌హౌస్‌లో నాలుగు, రామడుగు గాయత్రి పంప్‌హౌస్‌లో మరో నాలుగు పంపులను ఆగస్టు 2వ తేదీ వరకు నిరంతరాయంగా నిర్వహించేందుకు మొత్తం 948.24 మెగావాట్ల విద్యుత్ సరఫరాను ప్రభుత్వం కోరినట్లు అధికారులు తెలిపారు.

### ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీ వరద ప్రవాహం

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి 75,328 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు నీటిమట్టం 144.22 మీటర్లకు చేరగా, 20.1754 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 11.1105 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ప్రాజెక్టు నుంచి మొత్తం 12,875 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇందులో నంది మేడారం పంప్‌హౌస్ ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తుండగా, ప్రాజెక్టులోని 62 గేట్లలో ఒక్క గేటును కూడా ఇప్పటివరకు ఎత్తలేదు. వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

# సంపాదకీయం

## డిజిటల్ కంటెంట్‌లో హింస, అశ్లీలతకు కళ్లెం అవసరం

(హెచ్.ప్రతాప్)

సాంకేతిక విప్లవంతో డిజిటల్ ప్రపంచం ప్రతి ఇంట్లోకి, ప్రతి చేతిలోకి చేరింది. ఓటీటీ వేదికలు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, షార్ట్ వీడియో యాప్‌లు వినోదానికి, విజ్ఞానానికి, సృజనాత్మకతకు కొత్త అవకాశాలు తెరిచాయి. అదే సమయంలో హింస, అశ్లీలత, అసభ్య భాష, మహిళలను కించపరిచే సంభాషణలు, లైంగికంగా అభ్యంతరకర దృశ్యాలు కూడా వేగంగా విస్తరిస్తున్నాయి. డిజిటల్ కంటెంట్‌లో హింస, అశ్లీలతను కట్టడి చేయడం ఇప్పుడు కేవలం నైతిక అంశం కాదు; అది పిల్లల రక్షణ, సమాజ భద్రత, ప్రజా సంస్కృతి, భావి తరాల మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అత్యవసర అవసరంగా మారింది. ఇటీవలి కాలంలో జరిగిన కొన్ని పరిణామాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ప్రముఖ డిజిటల్ కంటెంట్ సృష్టికర్త రణవీర్ అల్లాబాదియా చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై స్పందించిన సుప్రీంకోర్టు వాటిని అసహ్యకరమైనవి, అసభ్యమైనవి, సామాజిక మర్యాదలకు విరుద్ధమైనవిగా అభివర్ణిస్తూ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు కూడా రాజ్యాంగబద్ధమైన పరిమితులు ఉంటాయని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఓటీటీలు, సోషల్ మీడియా వేదికల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్‌పై కేంద్ర ప్రభుత్వానికి, ప్రముఖ డిజిటల్ వేదికలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కూడా 2025లో అశ్లీల కంటెంట్‌ను వ్యాప్తి చేస్తున్న పలు సోషల్ మీడియా ఖాతాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. గతంలో కేంద్ర ప్రభుత్వం ఐటీ చట్టం, ఐటీ రూల్స్ ఉల్లంఘించిన 18 ఓటీటీ వేదికలను నిషేధించడం కూడా ఇదే దిశలో తీసుకున్న చర్యగా గుర్తించాలి. ప్రస్తుతం భారత్‌లో 90 కోట్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారని ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అంచనా వేస్తోంది. వీరిలో గణనీయమైన శాతం పిల్లలు, కిశోరులు, యువతే ఉన్నారు. ఈ పరిస్థితిలో నియంత్రణ లేని హింసాత్మక, అశ్లీల డిజిటల్ కంటెంట్ ప్రభావం వ్యక్తిగత స్థాయిని దాటి సామాజిక స్థాయికి చేరుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థలు వెల్లడించిన అధ్యయనాల ప్రకారం హింసాత్మక దృశ్యాలను నిరంతరం వీక్షించే పిల్లల్లో దూకుడు ప్రవర్తన, సానుభూతి లోపం, హింసను సహజంగా స్వీకరించే విపరీత ధోరణి పెరిగే అవకాశం ఉంది. అలాగే చిన్న వయసులోనే అశ్లీల కంటెంట్‌కు గురికావడం వల్ల మహిళల పట్ల వక్రీకృత దృక్పథం, లైంగిక నేరాల పట్ల అసహజ ఆసక్తి, సంబంధాలపై అవాస్తవ అంచనాలు, తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. సమాజంపై దీని ప్రభావం మరింత విస్తృతమైనది. కుటుంబ సభ్యులు అందరూ కలిసి చూసే ఆరోగ్యకరమైన వినోద సంస్కృతి నేడు తీవ్రంగా దెబ్బతింటోంది. అసభ్య పదజాలం దైనందిన సాధారణ సంభాషణలో భాగమవుతోంది. మహిళలను కేవలం భోగ వస్తువులుగా చిత్రీకరించే ప్రమాదకర ధోరణి సమాజంలో బలపడుతోంది. సైబర్ వేధింపులు, డిజిటల్ మార్ఫింగ్, "నూడిఫై" వంటి కృత్రిమ మేధస్సు ఆధారిత నూతన దుర్వినియోగాలు వేగంగా పెరుగుతున్నాయి. ఇటీవల బారేలీలో పాఠశాల విద్యార్థినుల చిత్రాలను కృత్రిమ మేధస్సుతో అసభ్యకరంగా మార్చి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన భయానక ఘటన సాంకేతికతను ఎంత వికృతంగా దుర్వినియోగం చేస్తున్నారో స్పష్టంగా వెల్లడించింది. హింసను వినోదంగా, అసభ్యతను స్వేచ్ఛగా చూపించే సంస్కృతి క్రమంగా సమాజంలో మర్యాద, పరస్పర గౌరవం, బాధ్యతాయుత సంభాషణలను బలహీనపరుస్తోంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి అత్యంత విలువైన మూలస్తంభం వంటి హక్కు. అయితే ప్రజాస్వామ్య స్వేచ్ఛకు సామాజిక బాధ్యత కూడా తోడుండాలి. సృజనాత్మకత లేదా కళాత్మక స్వేచ్ఛ పేరిట చట్టవిరుద్ధమైన, అసభ్యమైన, బాలలకు హానికరమైన కంటెంట్‌ను సమర్థించడం ఎంతమాత్రం సమంజసం కాదు. అందుకే ప్రభుత్వం అమలు చేస్తున్న సమాచార సాంకేతిక చట్టం, ఐ టి చత్తం-2021 , భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత చట్టపరమైన నిబంధనలను మరింత సమర్థంగా, కఠినంగా అమలు చేయాల్సిన అత్యవసర అవసరం ఉంది. ఈ క్లిష్టమైన సమస్యకు సమగ్రమైన పరిష్కారం అవసరం. ఓటీటీలు, సోషల్ మీడియా సంస్థలు బలమైన ప్రీ-మోడరేషన్ వ్యవస్థలు, కృత్రిమ మేధస్సు ఆధారిత కంటెంట్ ఫిల్టర్లు, స్పష్టమైన వయస్సు వర్గీకరణ, పేరెంటల్ కంట్రోల్, వయస్సు నిర్ధారణ వ్యవస్థలను తప్పనిసరిగా అమలు చేయాలి. వినియోగదారుల ఫిర్యాదులపై 24 నుంచి 72 గంటల్లో తక్షణమే స్పందించే గ్రీవెన్స్ అధికారులను నియమించి, పారదర్శక కంప్లయన్స్ నివేదికలను క్రమం తప్పకుండా విడుదల చేయాలి. చట్టాన్ని ఉల్లంఘించే కంటెంట్ సృష్టికర్తలపై భారీ జరిమానాలు, కంటెంట్ శాశ్వత తొలగింపు, అవసరమైతే కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో పాఠశాలలు, కళాశాలల్లో డిజిటల్ అక్షరాస్యత, సైబర్ నైతికత, బాధ్యతాయుత సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లల స్క్రీన్ సమయాన్ని పర్యవేక్షిస్తూ వారితో నిరంతర సంభాషణ కొనసాగించాలి. డిజిటల్ స్వేచ్ఛను కాపాడటం ఎంత ముఖ్యమో, ఆ స్వేచ్ఛ సమాజానికి హాని కలిగించకుండా చూడటం కూడా అంతే ముఖ్యం. సాంకేతికత మనిషి అభివృద్ధికి సాధనంగా నిలవాలే తప్ప, హింస, అసభ్యత, నైతిక పతనానికి వేదికగా మారకూడదు. చట్టాలు, సాంకేతిక నియంత్రణ, సామాజిక చైతన్యం, కుటుంబ బాధ్యతలు కలిసినప్పుడే డిజిటల్ ప్రపంచం నిజమైన అర్థంలో విజ్ఞానానికి, వినోదానికి, విలువలకు ఉత్తమ వేదికగా నిలుస్తుంది.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి -** అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు."ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోందన్న పీఎంవో సహాయ మంత్రి, జితేంద్రసింగ్. కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్ ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు. పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

## ఆగస్టు 17 నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ సేవలు



**మొదటిపేజీ తరువాయి -** సర్వీసులు పూర్తిగా నిలిచిపోనున్నాయి. వాటి స్థానంలో విజయనగరం జిల్లా భోగాపురంలో కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఆగస్టు 17వ తేదీ అర్ధరాత్రి 00.01 గంటల నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వాణిజ్య కార్యకలాపాలు మొదలవుతాయని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. అదే సమయం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ (×చీూ దేగా)లోని సివిల్ ఎన్‌క్లేవ్‌లో విమాన సేవలు ఆగిపోతాయి. అయితే, జాతీయ అత్యవసర సమయాల్లో, భారత వాయుసేన, ఇతర సాయుధ దళాలు, పోలీసు విభాగాలు, ప్రభుత్వ వీఐపీ విమానాల రాకపోకలకు విశాఖ ఎయిర్‌పోర్ట్‌ను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ అంతర్జాతీయ కోడ్ "ఘ్గ" ను కూడా భోగాపురం విమానాశ్రయానికి బదిలీ చేశారు. ఈ నూతన విమానాశ్రయాన్ని ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దాదాపు రూ. 4,727 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, దేశంలోనే అత్యంత వేగంగా పూర్తయిన విమానాశ్రయాల్లో ఒకటిగా నిలిచింది. నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే, కేవలం 31 నెలల్లో దీని నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఇప్పటికే డీజీసీఏ ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు భద్రత, అగ్నిమాపక, పర్యావరణ అనుమతులన్నీ లభించాయి. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యంతో ఈ ఎయిర్‌పోర్ట్‌ను రూపొందించారు. భవిష్యత్తులో దీని సామర్థ్యాన్ని 4 కోట్ల మందికి పెంచేలా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఆర్థిక వృద్ధి, పర్యాటకం, పారిశ్రామిక పెట్టుబడులు, ఎగుమతులు, లాజిస్టిక్స్ రంగాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2,703 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ ప్రాజెక్టులో 2,203 ఎకరాలు విమానాశ్రయానికి, మిగిలినవి ఏవియేషన్ హబ్, ఏవియేషన్ యూనివర్సిటీలకు కేటాయించారు. బోయింగ్ 777, డ్రీమ్‌లైనర్, ఎయిర్‌బస్ ా330 వంటి భారీ విమానాలు సైతం సులభంగా దిగేందుకు వీలుగా 3,800 మీటర్ల పొడవైన రన్‌వేను నిర్మించారు. అత్యాధునిక ఎయిర్‌ఫీల్డ్ లైటింగ్, నావిగేషన్ వ్యవస్థలు, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి సాంకేతికతలతో ప్రయాణికులకు ప్రపంచస్థాయి అనుభూతిని అందించేలా టెర్మినల్‌ను తీర్చిదిద్దారు.

## 'క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్' మొక్కకు పవన్ నామకరణం




**మొదటిపేజీ తరువాయి -** నేపథ్యంలో, ఆ ప్రాంత విశిష్టతను ప్రతిబింబించేలా దీనికి 'క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్' అని పేరు పెట్టారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) పి.వి. చలపతి రావు నేతృత్వంలోని బృందం, ఉబ్బలమడుగు పరిసరాల్లోని కంబకం కొండల్లో చేపట్టిన విస్తృత పరిశోధనలో ఈ మొక్క వెలుగుచూసింది. యూఫోర్బియేసి కుటుంబానికి చెందిన ఈ మొక్క, తనకు సామీప్యం ఉన్న 'క్రోటన్ అరోమాటికస్' జాతి కంటే భిన్నమైనదని శాస్త్రీయ విశ్లేషణలో నిర్ధారించారు. దీని బాహ్య ఆకృతి, పునరుత్పత్తి లక్షణాలు మరియు సువాసన వెదజల్లే ఆకుల ఆధారంగా దీనిని ఒక కొత్త జాతిగా శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. ఈ మొక్క అత్యంత పరిమిత ప్రాంతంలోనే లభ్యమవుతుండటం, దాని సహజ ఆవాసానికి ముప్పు పెరుగుతుండటంతో పరిశోధకులు దీనిని అంతరించిపోయే ప్రమాదం ఉన్న జాతిగా వర్గీకరించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల అపార జీవవైవిధ్య సంపదను చాటిచెప్పడమే కాకుండా, ఈ ప్రాంతంలో మరిన్ని శాస్త్రీయ పరిశోధనలు, సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. ఉబ్బలమడుగు ప్రాంత పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించడంతో పాటు, సహజ వారసత్వాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు ఈ నామకరణం నిదర్శనమని అటవీ శాఖ, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనల్లో పేర్కొన్నారు.

## తైవాన్ పారిశ్రామిక ప్రతినిధులతో చంద్రబాబు, లోకేశ్ భేటీ

**మొదటిపేజీ తరువాయి -** దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు విధానపరమైన స్థిరత్వం, వేగవంతమైన అనుమతులు, పూర్తిస్థాయి ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. భారత్‌లో తమ దేశ సంస్థలు ఇప్పటికే తయారీ రంగంలో కీలకంగా ఉన్నాయని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు విస్తరించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని తైవాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. తయారీ రంగం, సాంకేతికత, పారిశ్రామికాభివృద్ధిలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. అనంతరం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తో తైవాన్ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా మానవ వనరుల అభివృద్ధి, ఏపీ యువతకు నైపుణ్యాల కల్పనపై చర్చించారు. తైవాన్ తయారీ, సాంకేతిక రంగాల్లోని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతకు అవసరమైన శిక్షణ, ఉన్నత విద్యా భాగస్వామ్యంపై లోకేశ్ వారితో విస్తృతంగా మాట్లాడారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ, ప్రిసిషన్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ వంటి హై-స్కిల్ రంగాలలో పరస్పర సహకారానికి నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మించడం, యువతకు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలపై కూడా చర్చలు జరిగాయి. ఏపీ, తైవాన్ మధ్య సంబంధాలలో ఈ సమావేశాలు ఒక కీలక మైలురాయిగా నిలవనున్నాయి. పారిశ్రామిక పెట్టుబడులతో పాటు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రపంచంలో నాలుగో అత్యంత బలహీనమైన పాస్‌పోర్ట్‌గా పాకిస్థాన్




**మొదటిపేజీ తరువాయి -** కలిగిన దేశాల జాబితాలో పాకిస్థాన్ నాలుగో స్థానంలో నిలిచింది. లండన్‌కు చెందిన ప్రముఖ సంస్థ 'హెన్లీ అండ్ పార్ట్‌నర్స్' విడుదల చేసిన తాజా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో ఈ విషయం స్పష్టమైంది. ఈ జాబితాలో పాకిస్థాన్ కంటే కింద ఇరాక్, సిరియా, ఆఫ్ఘనిస్థాన్ మాత్రమే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల పాస్‌పోర్ట్‌ల ప్రయాణ స్వేచ్ఛను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు. ఇందులో పాకిస్థాన్ 101వ స్థానంలో నిలిచింది. ఈ ర్యాంకింగ్ ప్రకారం, పాకిస్థాన్ పౌరులు ముందస్తు వీసా లేకుండా లేదా వీసా-ఆన్-అరైవల్ సదుపాయంతో కేవలం 29 దేశాలకు మాత్రమే ప్రయాణించగలరు. ఈ బలహీన ర్యాంకింగ్‌కు తోడు, ఇటీవలి కాలంలో పాకిస్థాన్ పౌరులు అనేక దేశాల నుంచి వీసా తిరస్కరణలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు పాకిస్థానీయులకు వీసాలు జారీ చేయడంలో కఠిన ఆంక్షలు విధిస్తున్నాయి. గత నవంబర్‌లోనే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పాక్ పౌరులకు వీసాలు జారీ చేయడాన్ని నిలిపివేసింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ అదనపు అంతర్గత వ్యవహారాల కార్యదర్శి సల్మాన్ చౌదరి సెనేట్ కమిటీ సమావేశంలో స్వయంగా ధృవీకరించారు. యూఏఈకి వెళుతున్న పాకిస్థానీయులు నేర కార్యకలాపాల్లో ఎక్కువగా పాలుపంచుకుంటున్నారనే ఆందోళనతోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సెనేట్ మానవ హక్కుల కమిటీ ఛైర్‌పర్సన్ సమీనా ముంతాజ్ జెహ్రీ వెల్లడించారు. కేవలం యూఏఈ మాత్రమే కాకుండా, సౌదీ అరేబియా సహా పలు గల్ఫ్ దేశాలు 2024 డిసెంబర్‌లో పాకిస్థాన్‌లోని సుమారు 30 నగరాల ప్రజలకు వీసాలపై నిరవధిక నిషేధం విధించాయి. విదేశాల్లో భిక్షాటన, స్మగ్లింగ్, డ్రగ్స్, మానవ అక్రమ రవాణా వంటి నేరాలు పెరిగిపోవడమే ఈ ఆంక్షలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం డొమినికా, హైతీ, మాల్దీవులు, నేపాల్, శ్రీలంక వంటి కొన్ని దేశాలు మాత్రమే పాకిస్థానీయులకు వీసా రహిత లేదా వీసా-ఆన్-అరైవల్ సౌకర్యాలను అందిస్తున్నాయి. తాజా ర్యాంకింగ్స్ లో చైనా 60వ స్థానంలో నిలవగా, నిలువగా, భారత్ 81వ స్థానాన్ని దక్కించుకుంది. ఇక ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్ పోర్ట్ గా సింగపూర్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. సింగపూర్ పాస్ పోర్ట్ ఉన్నవారు 192 దేశాలకు ఎలాంటి ముందస్తు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. జపాన్, దక్షిణ కొరియా, యూఏఈ దేశాలు ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచాయి.

## ఆగస్ట్ 12న సంపూర్ణ సూర్యగ్రహణం

**మొదటిపేజీ తరువాయి -** భూమికి మధ్య చంద్రుడు అడ్డుగా వచ్చినప్పుడు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతుంది. చంద్రబింబం సూర్యుడిని పూర్తిగా కప్పివేయడంతో పగటిపూట కూడా ఆకాశం చీకటిగా మారి, ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఆ సమయంలో నక్షత్రాలు, గ్రహాలు కూడా స్పష్టంగా కనిపించే అవకాశం ఉంటుంది. నాసా శాస్త్రవేత్తల కథనం ప్రకారం, సూర్యుడు చంద్రుడి కంటే 400 రెట్లు పెద్దదైనప్పటికీ, అదే స్థాయిలో (400 రెట్లు) దూరంగా ఉండటం వల్ల ఆకాశంలో చంద్రుడు, సూర్యుడు దాదాపు ఒకే పరిమాణంలో కనిపిస్తాయి. ఈ సంపూర్ణ గ్రహణం గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్, స్పెయిన్, పోర్చుగల్‌లోని కొన్ని ప్రాంతాలతో పాటు ఉత్తర రష్యా, అట్లాంటిక్ మహాసముద్రం పరిధిలో కనిపిస్తుంది. ఇక ఉత్తర అమెరికా, కెనడా, యూరప్, వాయువ్య ఆఫ్రికాలోని పలు ప్రాంతాల్లో పాక్షిక సూర్యగ్రహణాన్ని వీక్షించే అవకాశం ఉంది. భారత కాలమానం ప్రకారం, ఆగస్టు 12 రాత్రి 9:45 గంటలకు ప్రారంభమయ్యే ఈ గ్రహణం, ఆగస్టు 13 తెల్లవారుజామున 2:15 గంటల వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో మన దేశంలో సూర్యరశ్మి ఉండదు కాబట్టి గ్రహణాన్ని వీక్షించే వీలు లేదు. అందువల్ల, గ్రహణం సమయంలో పాటించే సూతక్ కాలం వంటి సాంప్రదాయ నియమాలు మనకు వర్తించవని పండితులు స్పష్టం చేస్తున్నారు. అయితే, ఈ ఖగోళ అద్భుతాన్ని వీక్షించాలనుకునే భారతీయులు నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ వంటి సంస్థల అధికారిక వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూడవచ్చు.

## ఉక్రెయిన్‌లో ఉద్రిక్తత.. నౌకలో చిక్కుకున్న 13 మంది భారత నావికులు

**మొదటిపేజీ తరువాయి -** వెంటనే చర్యలు తీసుకోండి" అని విజ్ఞప్తి చేసింది. నౌక పరిసరాల్లో దట్టమైన పొగ కమ్ముకుంటున్న దృశ్యాలతో కూడిన ఒక వీడియోను కూడా పంచుకుంది. ఇటీవలి కాలంలో నల్ల సముద్రంలో వాణిజ్య నౌకలపై ఇలాంటి దాడులు పెరిగాయి. గత వారం జరిగిన దాడిలో ఒక భారత నావికుడు మరణించిన ఘటనపై భారత్ సోమవారం తీవ్రంగా స్పందించింది. ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పొలిష్‌చుక్‌ను పిలిపించి, వాణిజ్య నౌకలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గట్టిగా నిరసన తెలియజేసింది. ఎంవీ ఒమోర్ఫీ అనే నౌకపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా 13 మంది నావికులు చిక్కుకున్న ఘటనపై భారత విదేశాంగ శాఖ గానీ, సంబంధిత షిప్పింగ్ కంపెనీ గానీ ఇప్పటివరకు స్పందించలేదు.

## రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది

**మొదటిపేజీ తరువాయి -**

విజ్ఞప్తులను పట్టించుకోకుండా... మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణలోని బొగత జలపాతం ఉగ్రరూపం.. సందర్శన నిలిపివేత



**మొదటిపేజీ తరువాయి -** భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ములుగు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వర్షాలకు ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బొగత జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గత 10 గంటలుగా అటవీ ప్రాంతంలో వర్షం నిరంతరాయంగా కురుస్తుండటంతో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరి జలపాతం ఉగ్రరూపం దాల్చింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి వద్ద ఉన్న బొగత జలపాతం సందర్శనను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. వరద ఉద్ధృతికి రాళ్లు జారే ప్రమాదం ఉండటంతో పాటు ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశమున్నందున పర్యాటకులు ఎవరూ జలపాతం వైపు రావొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జలపాత పరిసర ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు తెలిపారు. వరద తగ్గి పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు పర్యాటకులు పోలీసులు, అటవీ శాఖ అధికారుల ఆదేశాలను పాటించాలని సూచించారు.ఛ

## కాళేశ్వరం నీరు వాడకుండానే రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి



**మొదటిపేజీ తరువాయి -** కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు. బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని సిడబ్ల్యూపిఆర్ఎస్ రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్‌డిఎస్ఎ మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని అన్నారు. కమీషన్ల కోసం ఫౌండేషన్ చూసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు. తనకు తెలిసి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్టు కూడా మేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ఎన్‌డిఎస్ఎ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

# భారీ వర్షాలపై జిల్లా పోలీసుల అప్రమత్తత

## వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన

## పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) జులై 29:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అధికారులు వరద ప్రభావిత ప్రాంతాలను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. అలాగే వాగులు, వంకలు, లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, నీరు నిలిచే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడైనా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించి రాకపోకలను పునరుద్ధరించాలని, ప్రమాదకర ప్రాంతాల్లో తాత్కాలిక హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వరద నీరు ప్రవహిస్తున్న వాగులు, వంకలు, కల్వర్టులను ప్రజలు దాటకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉరుములు, మెరుపుల సమయంలో గ్రామస్తులు అడవి ప్రాంతాలకు వెళ్లకుండా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని, గోదావరి పరివాహక మండలాల్లో నదీ నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. వర్షాల సమయంలో చేపల వేట, ఈత, వరద నీటిలోకి వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, గతంలో వరదలతో ప్రభావితమైన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీసు వాహనంలో తాళ్లు, లైఫ్ జాకెట్లు, లైఫ్ బోయ్‌లు లేదా టైర్ ట్యూబులు వంటి అత్యవసర రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచాలని, విధుల్లో ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది తప్పనిసరిగా రెయిన్‌కోట్లు వెంట తీసుకెళ్లాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు తెగిపోవడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వంటి ఘటనలు గుర్తించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు తీసుకునేలా సమన్వయం చేయాలని సూచించారు. మూసుకుపోయిన డ్రైనేజీలను రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని జేసీబీల సహాయంతో వెంటనే శుభ్రం చేయించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, వాగులు, వంకలు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనీయవద్దని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.

## ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా వెంకటేశ్వర్లు పదోన్నతి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) జూలై 29:** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ వెంకటేశ్వర్లుకు ఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, పోలీస్ శాఖ గౌరవాన్ని కాపాడుతూ క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచేలా పనిచేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లుకు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుల సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**రాయికల్ / జగిత్యాల జిల్లా ప్రతినిధి ( ప్రజా మంటలు ), జూలై 29:** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి మాజీ జడ్పీ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి సీకే రెడ్డి, బర్కం మల్లేష్, గోపి రాజిరెడ్డి, కొయ్యేడి మైపాల్, హరీష్ రావు, శ్రీధర్ రెడ్డి, రవి తదితరులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు పేరు వస్తుందనే రాజకీయ కారణాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తెలంగాణ రైతాంగం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోయినా, దేవుని కరుణతో కురిసిన వర్షాలు రైతులకు కొంత ఊరటనిచ్చాయని అన్నారు. వర్షాభావం కారణంగా ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారిందని, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో ఈ వర్షాలు ఆశలు చిగురింపజేశాయని పేర్కొన్నారు. ఇప్పటికే నారుమళ్లు సిద్ధంగా ఉన్నప్పటికీ నీటి లభ్యత లేక రైతులు నాట్లు వేయలేకపోయారని, తాజాగా కురిసిన వర్షాలతో నాట్లు వేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. వ్యవసాయానికి అత్యంత కీలకమైన 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాను ప్రభుత్వం నిరంతరాయంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ అందించామని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరించాలని కోరారు. అలాగే ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అడుగుమందు, 20-20 ఎరువు, డీఏపీ, యూరియా వంటి ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా రైతులకు అందుబాటు ధరల్లో సమృద్ధిగా లభించేలా చూడాలని అన్నారు. రైతులు తిరిగి సాగు పనులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో విద్యుత్, ఎరువులు, విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రాహుల్ చేష్టలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నిరసన



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) జూలై 29:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యవహార శైలికి నిరసనగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీఎస్ రాజు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ అంశంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న సీజేపీకి రాహుల్ గాంధీ మద్దతు ఇవ్వడంతో పాటు, ప్రధానమంత్రి నివాసం సమీపంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. దేశ ప్రధానమంత్రి అభ్యర్థిగా చెప్పుకునే నాయకుడు ఇటువంటి విధంగా వ్యవహరించడం బాధ్యతారాహిత్యమని, దేశాన్ని ఆర్థికంగా, సైనికంగా బలోపేతం చేస్తూ ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను పెంచుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనవసర విమర్శలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో చర్చించాల్సిందిపోయి ప్రధానమంత్రి నివాసం ఎదుట నిరసనలు చేపట్టడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నరేందుల శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ వీరన్న, కొత్తకొండ బాలన్న, ఎడమల వెంకట్‌రెడ్డి, ఇల్లెందుల పురుషోత్తం, బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం వంతెనపై ఉప్పొంగిన వరద

### జగిత్యాల--ధర్మపురి రాకపోకలు నిలిపివేత



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, (ప్రజా మంటలు) జూలై 29:** జగిత్యాల జిల్లా రూరల్ మండలం అనంతారం వద్ద జాతీయ రహదారిపై లోలెవల్ బ్రిడ్జి కారణంగా బుధవారం కురిసిన భారీ వర్షంతోవరద ప్రవాహం జోరందుకుంది. ముందస్తు జాగ్రత్తగా అప్రమత్తమైన జిల్లా అధికారులు ఈ రోడ్డు గుంట రాకపోకలు నిలిపివేశారు. అలాగే ధర్మపురి మండలం ఆకసాయ్ పల్లి గ్రామ శివారులో పశువుల పాపయ్య గుట్టవద్ద లోలెవల్ బ్రిడ్జితో అక్కడ కూడా వరద ఉధృతికి రోడ్డు మునిగి పోయింది. జగిత్యాల నుండి ధర్మపురి రాకపోకలు బంద్ గా అధికారులు ప్రకటుంచారు. రాజకీయ నాయకులు, అధికారులు పట్టించుకొని ఈ రెండు బ్రిడ్జి లు నూతనంగా నిర్మాణం చేయాలని జగిత్యాల జిల్లా ప్రజలు కోరుతున్నారు. కాని ఇప్పడి వరకు పట్టించుకోనే నాధుడే కరువయ్యారు, వర్షం పడ్డప్పుడే వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల విస్తృత పర్యటన చేస్తారు తప్ప, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన చేస్తారు తప్ప తర్వాత ఎవరూ పట్టించుకున్న పాపాన పోరు అని జగిత్యాల జిల్లా ప్రజలు చీవాట్లు పెడుతున్నారు. ఏడ తెరిపి కురుస్తున్న వర్షాలతో వంతెనపై భారీగా నీరు ప్రవహిస్తుండటంతో అధికారులు రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసి వాహనాలను వెనక్కి మళ్లిస్తున్నారు. వరద పరిస్థితుల నేపథ్యంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, పోలీసు సిబ్బంది, ఎంపీడీఓతో పాటు ఇతర అధికారులు అనంతారం వంతెనతో పాటు వరద ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆకసాయి పల్లి వంతెన దగ్గర ధర్మపురి సి. ఐ. రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి ఎస్సై మహేష్, బుగ్గారం ఎస్సై జి.సతీష్ తదితరులునీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ పరిస్థితిని సమీక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నారు. వంతెనపై వరద నీరు వేగంగా ప్రవహిస్తుండటంతో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలతో దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు హెచ్చరించారు. ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు, కాలువలు, వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని అధికారులు తెలిపారు. వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నామని, ప్రజలు అనవసర ప్రయాణాలు మానుకుని సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అనంతారం వంతెనపై వరద నీటి ప్రవాహం తగ్గిన తర్వాత మాత్రమే రాకపోకలను పునరుద్ధరిస్తామని అధికారులు వెల్లడించారు.

## నిరుద్యోగులకు అవకాశం,ఎంప్లాయిమెంట్ కార్డ్ నమోదు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) జూలై 29:** జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు ఈ నెల 30 గురువారం నాడు ఎంప్లాయిమెంట్ కార్డ్ రిజిస్ట్రేషన్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ తెలిపారు. పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ నమోదుకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో ఈ నెల 30 గురువారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు హాజరుకావాలని సూచించారు. నమోదు ప్రక్రియ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నంబర్ 217లో నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ ఆకస్మిక తనిఖీలు

### బాల సాధన (గర్ల్స్), శ్రీ వాల్మీకి ఆవాసం సేవ భారతి (బాయ్స్) ల సందర్శన



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు ) జూలై 29:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాల సాధన (గర్ల్స్) మరియు శ్రీ వాల్మీకి ఆవాసం సేవ భారతి (బాయ్స్) లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న భోజనం పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, ఆరోగ్యం తదితర అంశాలను పరిశీలించారు. అవాసాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం అవాసాల్లో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, పాఠశాల నిర్వహణ, భోజనం అమలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యూ.వో భాస్కర్, ఉపాధ్యాయులు, రెడ్ క్రాస్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయ స్వామి గిరిప్రదక్షిణలో

### మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

### రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం ఆంజనేయ స్వామిని వేడుకున్న ప్రజాప్రతినిధులు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి / కొండగట్టు, ( ప్రజా మంటలు) జూలై 29:** గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన గిరిప్రదక్షిణలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, శాంతి, సుభిక్షం కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ....కొండగట్టు ఆంజనేయ స్వామి మహిమ అపారమని, ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణలో పాల్గొంటారని అన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... గురు వ్యాస పౌర్ణమి సందర్భంగా కొండగట్టు గిరిప్రదక్షిణలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు కల్పించిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... తెలంగాణలోని అత్యంత పవిత్రమైన ఆంజనేయ క్షేత్రాల్లో కొండగట్టు ఒకటని అన్నారు. భక్తుల విశ్వాసానికి నిలయమైన ఈ క్షేత్రానికి ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేస్తోందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ....ప్రకృతి అనుకూలించి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిగా భక్తులు పాల్గొనడం వారి అపారమైన భక్తికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.... గురు వ్యాస పౌర్ణమి గిరిప్రదక్షిణకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. వర్ష పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేశారని, భక్తులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కల్పించినట్లు వెల్లడించారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని తెలిపారు. ఈ ప్రదక్షిణలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పూజరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి

### మండల సమీక్ష సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, / వెల్గటూర్ , ( ప్రజా మంటలు) జూలై 29:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించే దిశగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం వెల్గటూర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన అభివృద్ధి సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీల అవసరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలకు ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయకుండా, అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసిన బీఎల్ఓలను మంత్రి సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టిమ్స్ ఆసుపత్రి సందర్శనలో ఉద్రిక్తత

### కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల మండిపాటు



**సికింద్రాబాద్,జూలై 29 (ప్రజామంటలు):** కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వెయ్యి పడకల అల్వాల్‌టిమ్స్ ఆసుపత్రిని బుధవారం బీఆర్ఎస్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ ఆసుపత్రిని సందర్శించి, ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు పనులను పూర్తి చేయకుండా, ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లను తుడిచేస్తానంటూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనల వెనుక పెద్ద కుట్ర ఉందన్న క్రిశాంక్.. రాబోయే ఎన్నికల వరకు ఈ వెయ్యి పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని లాగాలనే దుర్బుద్ధితోనే ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫిర్యాదు నెపంతో బీఆర్ఎస్ నాయకులు ముందస్తు అనుమతి తీసుకునే సందర్శించాలంటూ పోలీసులు ఆంక్షలు విధించడం తగదని హితవు పలికారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న ఒక ప్రజా ఆసుపత్రిని సందర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆయన పోలీసులతో స్పష్టం చేశారు. కాగా, బిఆర్ఎస్ నేతల పర్యటనను అడ్డుకునేందుకు పోలీసులు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం స్థానికంగా కలకలం రేపింది. ప్రభుత్వ తీరుకు నిరసనగా నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్, మాజీ మార్కెట్ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యులు లోకనాథం, పరసాని శ్యామ్ కుమార్, వార్డు అధ్యక్షులు రవి కుమార్, కిరణ్ కుమార్ లతో పాటు తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం లో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహణ



**భీమదేవరపల్లి జూలై 29:** భీమదేవరపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో బుధవారం మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, హన్మకొండ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వీరేశం, తహసీల్దార్ రాజేష్,మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు ఘన సన్మానం



**భీమదేవరపల్లి జూలై 29:** గురు పూర్ణిమ, వ్యాస పూర్ణిమ అని కూడా పిలుస్తారు, ఆధ్యాత్మిక గురువును గౌరవించటానికి కేటాయించిన పవిత్రమైన రోజగురు పౌర్ణమిని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ శ్రీ విశ్వేశ్వర ఆలయంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు రిటైర్డ్ ఉపాధ్యాయులకు మన్మోహన్ రెడ్డి, తారాబాయి కోదూరు సరోజన, లక్ష్మయ్య, శ్రీ రాజిరెడ్డి (పీ.ఈ.టీ), బండారి రత్నాకర్ దంపతులతో పాటు గద్ద కొమురన్న సతీమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గురువులను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన గురువులకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ విశ్వేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి వారి కృపతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాసాగోని భగత్ సింగ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ముదిరాజ్ మహాసభ సీనియర్ సిటిజన్స్ వింగ్ అధ్యక్షుడిగా వెంకట్రావు



**సికింద్రాబాద్, జూలై 29 ( ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజ్ మహాసభ సీనియర్ సిటిజన్స్ వింగ్ అధ్యక్షుడిగా వెంకట్రావు ముదిరాజ్ నియమితులయ్యారు. గతంలో ముదిరాజ్ సంఘానికి విశేష సేవలు అందించిన వెంకట్రావు బుధవారం అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహాసభ ఉపాధ్యక్షులు దొడ్డ సదానంద ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సీనియర్ సిటిజన్స్ వింగ్ సభ్యులు వెంకట్రావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్, నరేష్ కుమార్, సీనియర్ సిటిజన్స్ వింగ్ ప్రధాన కార్యదర్శి ఏనుబోలు శ్రీనివాస్ ముదిరాజ్, అడ్వకేట్ భరద్వాజ్, మామిళ్ళ శ్రీనివాస్, నగర అధ్యక్షుడు తోట సురేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, మోహన్ ముదిరాజ్, రామోజీ నర్సింగరావు, లక్ష్మీనారాయణ ముదిరాజ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

## గొల్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక సమావేశం

### ప్రత్యేక అధికారి కిషోర్






**గొల్లపల్లి జులై 29 ప్రజా మంటలు :** గొల్లపల్లి మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు, వ్యవసాయం, ఆరోగ్యం, గ్రామ పంచాయతీ పరిపాలన, జీపీడీపీ, పారిశుద్ధ్యం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, మిషన్ భగీరథ, జలసిరి పనులు, వనమహోత్సవం, ఉపాధి హామీ, సెర్ప్, విద్యుత్, గృహ నిర్మాణం, విద్య, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటి పారుదల, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, మహిళా మరియు శిశు సంక్షేమం, రహదారులు తదితర శాఖల పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కిషోర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఎన్. రవీందర్ రావు, ఎంపీఓ ప్రదీప్, వ్యవసాయ అధికారి కరుణ, పశు వైద్యాధికారి రవీందర్, అంగన్వాడి సూపర్వైజర్ జానకి జ్యోతి వివిధ మండల స్థాయి అధికారులు వివిధ గ్రామల సర్పంచులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండలం లోని వరుద వాగులు ప్రాంతాలను పరిశీలిస్తున్న

### ఎస్ఐ, కృష్ణ సాగర్ రెడ్డి




**గొల్లపల్లి జులై 29 ప్రజా మంటలు :** గొల్లపల్లి మండలంలో లోని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ,కృష్ణ సాగర్ రెడ్డి సూచించారు పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, కల్వర్టులను దాటవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్లు, పాత గోడలకు దూరంగా ఉండాలని సూచించారు.

# హైదరాబాద్ మెట్రో రెండో దశపై బిగ్ అప్ డేట్

**మరో రెండు నెలల్లో కేంద్రం క్యాబినెట్ ముందుకు**

**ఆ లోపు మొదటిదశ స్వాధీన ప్రక్రియ ముగించాలన్న కేంద్రం**

**మొదటిదశను, రెండోదశతో ముడిపెట్టొదని కోరిన రాష్ట్రం**

**రుణ మంజూరు అర్ధాంతరంగా ఆగిపోవడంతో**

**ఆగిపోయిన మొదటి దశ స్వాధీన ప్రక్రియ**



మెట్రో రైలు రెండోదశ అనుమతుల అంశం రెండు నెలల్లో కేంద్ర క్యాబినెట్ముందుకు రానుంది. ఈలోగా మొదటిదశ స్వాధీన ప్రక్రియ పూర్తికావాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సూచించింది. దిల్లీలో గత వారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్మెట్రోరైలు లిమిటెడ్ఎండీ పాల్గొన్నారు. ఫస్ట్ఫేజ్స్వాధీనానికి మార్గం సుగమం చేయడంలో ఆలస్యం, రెండోదశకు అనుమతుల జాప్యంతో పడుతున్న భారం, విస్తరణ లేకపోవడంతో ఎదురవుతున్న ట్రాఫిక్సమస్యలను రాష్ట్ర అధికారులు వివరించారు. ఈ రెండింటికి ముడిపెట్టొదని కోరారు. రెండోదశ పూర్తయ్యే నాటికి మొదటిదశతో అనుసంధానంపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా అందించిన లేఖలో అధికారులు తెలిపారు.నెలన్నరకు పైగా ఎదురుచూపులు : మెట్రో మొదటిదశ స్వాధీన ప్రక్రియ మే నెలాఖరుతోనే పూర్తవ్వాలి. కానీ రుణ మంజూరు అర్ధాంతరంగా ఆగిపోవడంతో నిలిచిపోయింది. ఎల్?అండ్?టీ హైదరాబాద్మెట్రోరైలు లిమిటెడ్?కు రూ.13,527 కోట్ల రుణం ఇస్తామంటూ ఇండియన్రైల్వే ఫైనాన్స్కార్పొరేషన్ఒప్పందం చేసుకున్నా, కేంద్రం నుంచి ఎన్వోసీ లేకపోవడంతో రుణం విడుదల కాలేదు. ఈ అంశంపై సీఎం రేవంత్?రెడ్డి కేంద్ర మంత్రులకు లేఖలు రాయడం, స్వయంగా వెళ్లి కలిసి చర్చించిన అనంతరం ఫస్ట్ఫేజ్?కి తిరిగి విలువ నిర్ధారణ చేసేందుకు, రెండు దశలకు అవసరమైన రుణాల సేకరణకు ఎస్?బీఐ క్యాప్స్?ను కన్సల్టెంట్?గా నియమించాలని ఉమ్మడిగా నిర్ణయించారు. ఆ తర్వాత నెలన్నర రోజులుగా ఎలాంటి పురోగతి లేదు. అధికారులు నిరంతరం కేంద్రంలో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. ఈ మేరకు రెండు నెలల్లో ప్రక్రియ పూర్తి చేద్దామనే హామీ కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చింది.రుణ మంజూరే కీలకం : రెండు నెలల్లో మొదటిదశ ప్రక్రియ పూర్తవ్వాలంటే రుణ మంజూరే కీలకం. ఐఆర్?ఎఫ్?సీ ఇక వెనక్కి వెళ్లిపోయినట్లే అని కేంద్రం సంకేతాలు ఇచ్చింది. జైకా నుంచి కొంత జపాన్యెన్?లలో, మిగిలిన మొత్తం రూపాయల్లో రుణం ఇచ్చేలా గతంలో ఉన్న షరతులు, అదే వడ్డీ రేటుకు కొత్తగా ఎస్?బీఐ, ఐసీఐసీఐతోపాటూ మరిన్ని బ్యాంకింగ్సంస్థల నుంచి రుణ సమీకరణకున్న మార్గాలను అన్వేషించాలని సూచించింది. దీనిపై హైదరాబాద్మెట్రోరైలు లిమిటెడ్కసరత్తు మొదలుపెట్టింది. ప్రస్తుతం రుణమిచ్చే సంస్థను ఎంపిక చేసే బాధ్యతను ఏదైనా ఏజెన్సీకి అప్పగించే యోచనలో ఉంది. పూర్తి ప్రక్రియ రెండు నెలల్లోనే పూర్తవ్వాలంటే క్లిష్టమనే అభిప్రాయం వ్యక్తమైంది. గతంలో ఐఆర్?ఎఫ్?సీతో చర్చించి షరతులు రాసుకుని రుణ ఒప్పందం దశకు దాదాపు ఆరు నెలలకుపైగా సమయం పట్టింది. ఇదే విషయమై హైదరాబాద్?లో మంగళవారం జరగాల్సిన బోర్డు సమావేశం కూడా వివిధ కారణాలతో వాయిదా పడింది. మెట్రో ఫేజ్ -1లోని ఎల్ అండ్ టీ వాటాను 100 శాతం కొనుగోలు చేశాక రాష్ట్ర ప్రభుత్వం దానికి పూర్తిస్థాయి యాజమాని అవుతుంది. విస్తరణలో భాగంగా చేపట్టనున్న ఫేజ -2ను కేంద్ర, రాష్ట్రాల సంయుక్త ప్రాజెక్టుగా ప్రతిపాదించారు. నిర్మాణం పూర్తయ్యాక నిర్వహణ సమయంలో సమన్వయ సమస్యలు వస్తే ఎలా పరిష్కరిస్తారంటూ కేంద్ర ప్రభుత్వం గతంలో అడిగింది. రెండోదశ పూర్తయిన మూడేళ్ల తర్వాత అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక అవగాహనకు రావొచ్చని రాష్ట్రం సమాధానమిచ్చింది. కేంద్రం మాత్రం రెండు దశల ప్రాజెక్టులూ ఒకే యాజమాన్యం కింద ఉండాలని భావిస్తోంది. దేశంలోని అన్ని మెట్రో రైళ్లు ఇదే విధానంలో నడుస్తున్నాయని గుర్తు చేస్తోంది. అందుకే మొదటిదశలో భాగస్వామి కావాలని ఆసక్తి చూపిస్తోందని సమాచారం. అదే జరిగితే మెట్రోకి హైదరాబాద్?లో ఉన్న 269 ఎకరాల భూములు, మాల్స్?, ఇతరత్రాలనీ ఉమ్మడి ఆస్తులుగా మారతాయి. సంయుక్త ప్రాజెక్టుల్లో వాటాలు ఇలా : మెట్రో రైలు చట్టంలో ఇటీవల చేసిన మార్పుల ప్రకారం సంయుక్త ప్రాజెక్టుల్లో కేంద్రం వాటా 20 శాతం, రాష్ట్ర వాటా 20 శాతం, రుణాల ద్వారా 60 శాతం నిధులను సమకూర్చుకోవాల్సి ఉంటుంది. కేంద్రం వాటా 20% అని చెబుతున్నా భూసేకరణ, నిర్మాణ సమయంలో వడ్డీల ఖర్చును రాష్ట్రమే భరించాల్సి ఉంటుంది. అప్పుడు కేంద్రం వాటా 18 శాతమే ఉంటుందని సమాచారం. ఫేజ్ -1లో కేంద్రం వాటాను తీసుకుంటే మెట్రో తొలి రెండు దశలూ కేంద్ర, రాష్ట్ర సంయుక్త ప్రాజెక్టులు అవుతాయి. అప్పుడు బోర్డులో కేంద్రం, రాష్ట్రం తరఫున అధికారులు డైరెక్టర్లుగా ఉంటాయి. సమన్వయంతో ప్రాజెక్ట్పరుగులు పెడుతుందని కేంద్రం భావిస్తోంది.

# ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత గర్భం

**బిడ్డకు జన్మనిచ్చి తనువు చాలించిన తల్లి**

**మార్కాపురం జిల్లాలో అమ్మతనానికి నిలువెత్తు నిదర్శనంలా నిలిచిన ఘటన**

**లేక లేక వచ్చిన గర్భం, కానీ అమ్మకు తీవ్రమైన ఆరోగ్య సమస్య**

**శిశువును చూడకుండానే మృత్యు ఒడికి చేరిన మాతృమూర్తి**



అమ్మ అనే పదానికి నిలువెత్తు నిదర్శనంగా, త్యాగానికి ప్రతిరూపంగా నిలిచింది ఆ మాతృమూర్తి. లేక లేక వచ్చిన గర్భం. కానీ ఆ తల్లికి తీవ్రమైన గుండె సమస్య. 'నేను పోయినా ఫర్వాలేదు. నా కన్నపేగు ఈ లోకాన్ని చూస్తే చాలు' అంటూ కన్నబిడ్డ కోసం తన ప్రాణాలనే పణంగా పెట్టింది. సిజేరియన్తో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చి, ఆ పసికందును తనివి తీరా చూడకుండానే అనంత లోకాలకు వెళ్లిపోయింది. గుండెలను పిండేసే ఈ హృదయవిదారక ఘటన మార్కాపురం జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన గుంటు లీలమ్మ (40) స్థానికంగా ఆశా కార్యకర్తగా సేవలందిస్తున్నారు. కుటుంబ బాధ్యతల వల్ల ఆమె చాలా కాలం పెళ్లి చేసుకోలేదు. చివరకు 2018లో వివాహం చేసుకున్నారు. పెళ్లయిన చాలా ఏళ్ల వరకు పిల్లలు కలగలేదు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత ఇటీవల ఆమె గర్భం దాల్చింది. దాంతో ఆ దంపతుల ఆనందానికి అవధులు లేవు. అయితే ఆ సంతోషం ఎంతో కాలం నిలవలేదు. అంతలోనే పిడుగుపాటు లాంటి వార్త ఆ దంపతులను నిరాశపరిచింది. మూడో నెలలో చేయించుకున్న వైద్య పరీక్షల్లో లీలమ్మకు తీవ్రమైన గుండె సమస్య ఉన్నట్లు తేలింది. గర్భం కొనసాగించడం క్షేమం కాదని, ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. అయినా వెనకడుగు వేయకుండా పెద్దాసుపత్రులకు వెళ్లారు. స్టెంట్ వేసి ఫర్వాలేదని వైద్యులు చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో నెలలు నిండాయి. ఆమె ఆరోగ్య పరిస్థితిలోనూ మార్పు వచ్చింది. అత్యవసర పరిస్థితి కావడంతో 2 రోజుల క్రితం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షించిన వైద్యులు ఆరోగ్యం నిలకడగా లేదని చెప్పారు. తల్లీబిడ్డల్లో ఎవరో ఒకరిని మాత్రమే కాపాడగలమని తేల్చి చెప్పారు. ఆ క్షణంలో ఆ తల్లి తన ప్రాణం బిడ్డే కావాలని కావాలని అనుకుంది. ఆ మేరకు కన్సెంట్ఫారం మీద సంతకం చేయాలని భర్తను పట్టుబట్టి ఒప్పించింది. దాంతో కాదనలేక ఆయన అలాగే సంతకం చేశారు. వైద్యులు సిజేరియన్ చేయగా, పండంటి మగబిడ్డ జన్మించాడు. కన్నబిడ్డను కళ్లారా చూడకుండానే ఆమె మృత్యు ఒడికి చేరింది. నివాళులర్పించిన వైద్యులు: మంగళవారం ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. అటు పండంటి బిడ్డ, ఇటు విగతజీవిగా మారిన తల్లిని చూసి బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరుగా విలపించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ డీఐవో సుజన, వైద్యసిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రాణమిచ్చిన ఆ 'అమ్మ' ఇక లేకపోయినా, ఆమె త్యాగం ఆ ఊరి గుండెల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటుంది.

# గోదావరిలో తగ్గిన నీటి ప్రవాహం

**ఎల్ నినో ప్రభావం వల్ల క్షీణించిన జలవనరులు**

**ఇసుక తిన్నెలతో వెలవెలబోతున్న గోదారి**

**డెల్టా ఆయకట్టుకు ఇబ్బంది లేకుండా నీరిస్తామంటున్న అధికారులు**

**57 టీఎంసీలు కేటాయింపు**



ప్రతిఏటా ఈ సమయంలో వరద నీటితో గోదావరి ఉప్పొంగి కళకళలాడుతుంది. కానీ వాతావరణంలో మార్పుల కారణంగా ప్రస్తుతం నీరు లేక ఇసుక తిన్నెలతో ఎడారిని తలపిస్తోంది. ఎప్పుడూ నిండుగా కనిపించే గోదావరిపై 'ఎల్ నినో' ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తీవ్ర వర్షాభావం కారణంగా, గత ఏడు దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా నది క్లిష్ట పరిస్థితులను ఎదుర్కుంటోంది. ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖపట్నం ప్రాంతాల సాగు, తాగునీటితో పాటు పారిశ్రామిక అవసరాలను తీర్చే ఈ నది, ప్రస్తుతం తగినంత నీటి సరఫరాకు భరోసా ఇవ్వలేని స్థితిలో ఉంది. డెల్టా ప్రాంతంలోని 10.13 లక్షల ఎకరాలకే కాకుండా, కీలకమైన ఏలేరు జలాశయం, పుష్కర పథకం, ఇతర ఎత్తిపోతల పథకాల (లిఫ్ట్ ఇరిగేషన్) పరిధిలోని సుమారు 2 లక్షల ఎకరాలకు నీటి లభ్యతపై ఆందోళనలు నెలకొన్నాయి ఏలేరులో 8.20 టీఎంసీల నీరు: కాకినాడలో మంగళవారం నాడు నీటిపారుదల సలహా మండలి ప్రత్యేక సమావేశం జరిగింది. ఏలేరు జలాశయం ఆయకట్టు పరిధిలోని సుమారు 53,000 ఎకరాలకు రోజుకు 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం జలాశయంలో 8.20 టీఎంసీల నీరు ఉంది. ఇందులో 6 టీఎంసీలు 'డెడ్ స్టోరేజ్' ((వినియోగించడానికి వీలులేని నిల్వ)గా పరిగణించడంతో, అధికారులు మిగిలిన వినియోగించదగిన నిల్వలపైనే ఆధారపడాల్సి వస్తోంది. వరద నీటి ప్రవాహాన్ని బట్టి, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పంపులను ఉపయోగించి ఏలేరు, పుష్కర, ఇతర జలాశయాలు, మున్సిపల్ చెరువులకు నీటిని కేటాయిస్తామని జలవనరుల శాఖకు చెందిన ఇంజనీర్-ఇన్-చీఫ్ తెలిపారు. ఖరీఫ్ సీజన్లో సిలేరు నుంచి: ప్రతి సంవత్సరం రబీ సీజన్లో, సిలేరులో విద్యుత్ ఉత్పత్తి తర్వాత విడుదలయ్యే నీరు, బైపాస్ ద్వారా మళ్లించే అదనపు నీటిని అవసరాలకు అనుగుణంగా (10 టీఎంసీల నుంచి 30 టీఎంసీల వరకు) వినియోగిస్తారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడానికి రోజుకు 14,700 క్యూసెక్కుల ప్రవాహం అవసరం. ఈ ఏడాది గోదావరిలోకి తగినంత నీరు రాకపోవడంతో, అధికారులు ఈ నెలలో ఐదు రోజుల పాటు రోజుకు 6,000 క్యూసెక్కుల నీటిని బైపాస్ ద్వారా తీసుకోవాల్సి వచ్చింది. విద్యుత్ ఉత్పత్తి తర్వాత సగటున సుమారు 3,000 క్యూసెక్కుల నీరు అందుబాటులోకి వస్తుంది. కేవలం 101 టీఎంసీల నీరు మాత్రమే వచ్చింది: సాధారణంగా జులైలో ఈ సమయంలో నదిలో 4 నుంచి 5 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉంటుంది, కానీ ప్రస్తుతం ప్రవాహం కేవలం కొన్ని వేల క్యూసెక్కుల స్థాయిలోనే ఉంది. జూన్ నుంచి మొత్తం 101 టీఎంసీల నీరు వచ్చింది. ఇందులో 57 టీఎంసీలు గోదావరి డెల్టా ఆయకట్టుకు కేటాయించగా, 44 టీఎంసీలు సముద్రంలోకి వదిలారు. మహారాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల జులైలో ఒక రోజు గరిష్టంగా 1.20 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినప్పటికీ, ఆ తర్వాత ప్రవాహం తగ్గింది. ఈ నెలలో సగటు రోజువారీ ప్రవాహం 34,000 క్యూసెక్కులుగా ఉండగా, కాలువలలోకి రోజుకు సుమారు 15,000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తారు. డెల్టా ప్రాంతంలోని రైతులు తమ నీటి అవసరాలలో 30% వర్షపాతంపై, మిగిలిన 70% కాలువలపై ఆధారపడతారు. మొత్తం 10.13 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి 130 టీఎంసీల నీరు అవసరం. వర్షాలు లేకపోవడం వల్ల, ప్రస్తుతం అదనంగా మరో 10 టీఎంసీల నీరు అవసరమవుతోంది.

# భారీ వర్షాలతో తడిసిముద్దయిన తెలంగాణ

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్**

**వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు**

**పలు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన**

**హైదరాబాద్లో వర్షానికి స్తంభించిన ట్రాఫిక్**

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం**



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం దాటినప్పటికీ, దాని ప్రభావం తెలంగాణపై ఇంకా బలంగానే కొనసాగుతోంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణ శాఖ సూచన ప్రకారం, బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల సహా 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడొచ్చని తెలిపింది. వర్షాలతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్లో జలదిగ్బంధం గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో 9.64 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ నగరం తడిసి ముద్దయింది. సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య కురిసిన కుండపోత వానతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం పడటంతో మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ కారిడార్ ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. ముషీరాబాద్, యూసుఫ్గూడ, షేక్పేట్, ఉప్పల్ ప్రాంతాల్లో రోడ్లపైకి మోకాళ్ల లోతు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.అప్రమత్తమైన అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందస్తు చర్యగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, నిర్మల్ జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.

# శ్రీవారి భక్తులకు అలర్ట్

**దర్శన టోకెన్ల జారీ రద్దు , ఇకపై సేవకులకు సిబిల్ తరహాలో రేటింగ్**

**తిరుపతిలో బుధవారం శ్రీవారి సర్వదర్శన టోకెన్ల జారీ రద్దు చేసిన టీటీడీ**

**గురువారం మధ్యాహ్నం నుంచి యథావిధిగా ఎస్ఎస్డీ టోకెన్ల పంపిణీ**

**పనితీరు ఆధారంగా సేవకులకు సిబిల్ స్కోర్ తరహాలో రేటింగ్**



తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులకు టీటీడీ కీలక సూచన చేసింది. తిరుపతిలో జారీ చేసే సర్వదర్శన టోకెన్లను బుధవారం రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు శ్రీవారి సేవకుల పనితీరును అంచనా వేసేందుకు సరికొత్త విధానాన్ని తీసుకురాబోతున్నట్లు టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర వెల్లడించారు. బ్యాంకింగ్ రంగంలో ఉండే సిబిల్ స్కోర్ తరహాలో ఇకపై శ్రీవారి సేవకులకు కూడా రేటింగ్ ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. మళ్లీ ఎప్పుడంటే శ్రీవారి సర్వదర్శనం కోసం తిరుపతిలో భక్తులకు టైమ్ స్లాట్ టోకెన్లను జారీ చేస్తారు. వీటినే ఎస్ఎస్డీ టోకెన్లు అంటారు. ఈ టోకెన్ల జారీని బుధవారం పూర్తిగా రద్దు చేస్తున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ కేంద్రాల వద్ద ఈ టోకెన్లను ఇస్తుంటారు. అయితే, పరిపాలనాపరమైన కారణాలతో బుధవారం వీటి జారీని నిలిపివేశారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. తిరిగి గురువారం మధ్యాహ్నం నుంచి టోకెన్ల జారీ యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. గురువారం ఇచ్చే టోకెన్ల ద్వారా శుక్రవారం నాడు స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.సేవకులకు రేటింగ్ శ్రీవారి సేవకులకు సంబంధించి టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. సేవకుల పనితీరు ఆధారంగా వారికి ప్రత్యేక రేటింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. బ్యాంకులు రుణాలు ఇచ్చే ముందు సిబిల్ స్కోర్ను ఎలా పరిగణనలోకి తీసుకుంటాయో అదే తరహాలో శ్రీవారి సేవకులకు కూడా రేటింగ్ ఇస్తామన్నారు. ఈ రేటింగ్ ఆధారంగానే భవిష్యత్తులో వారికి విధులు కేటాయించేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ నూతన విధానంతో సేవకుల్లో మరింత జవాబుదారీతనం పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. గ్రామ స్థాయికి 'శ్రీవారి సేవ' విస్తరణ శ్రీవారి సేవను మరింత విస్తృతం చేయాలని టీటీడీ భావిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దీనిని గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు గట్టిగా కృషి చేస్తున్నట్లు ఈవో తెలిపారు. మంగళవారం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్లో గ్రూప్ సూపర్ వైజర్లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈవో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శ్రీవారి సేవను నలుదిశలా విస్తరించేందుకు గ్రూప్ సూపర్ వైజర్లు అంతా సమష్టిగా, బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ 50 వేల ఆలయాల్లోనూ సేవలు రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 50 వేలకు పైగా చిన్న, పెద్ద ఆలయాలు ఉన్నాయని ఈవో గుర్తుచేశారు. ఆయా ఆలయాల్లోనూ శ్రీవారి సేవ ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, టీటీడీ దృష్టికి తీసుకురావాలని సూపర్ వైజర్లకు సూచించారు. అనంతరం గ్రూప్ సూపర్ వైజర్ల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణలో పాల్గొన్న వారి సత్కారం ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో రెండు రాష్ట్రాలకు చెందిన పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. సేవను మరింత బాధ్యతాయుతంగా ఎలా నిర్వర్తించాలో తెలుసుకున్నారు. ముఖ్యంగా హైదరాబాద్కు చెందిన డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్, చెన్నైకి చెందిన శరత్ ఈ శిక్షణలో చురుగ్గా పాలుపంచుకున్నారు. వీరి సేవలను గుర్తించిన అధికారులు, ఈవో ఎం.రవిచంద్ర చేతుల మీదుగా వారిని ఘనంగా సత్కరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో టీటీడీ సీపీఆర్వో డాక్టర్ టి.రవి, పీఆర్వో నీలిమ తదితర అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి

**మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో కేసు నమోదు**

**మిర్యాలగూడ వద్ద ట్రేస్ చేసి అత్తాపూర్ స్టేషన్కు తరలింపు**

**ఆరోపణలు అవాస్తవమన్న ఉదయ్ రెడ్డి.. విచారణకు సహకరిస్తానని వెల్లడి**



మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీ సులు అదుపులోకి తీసుకు న్నారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో ఆయన్ను గుర్తించిన పోలీసులు, అనంతరం హైదరాబాద్లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. హైదరాబాద్ శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. శిక్షణ సమయంలో ఉదయ్ కృష్ణారెడ్డి తనను లైంగికంగా వేధించాడని, దాడికి పాల్పడటంతో పాటు వెంబడించి బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తెలియకుండా ప్రైవేట్ వీడియోలు తీసి, వాటిని తన భర్తకు పంపి బ్లాక్ మెయిల్ చేశారని కూడా ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద లైంగిక వేధింపులు, దాడి, వెంబడించడం, అక్రమ నిర్బంధం, క్రిమినల్ బెదిరింపులతో పాటు ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీ వింగ్కు బదిలీ చేశారు. ప్రస్తుతం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ కొనసాగుతోంది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ను రద్దు చేయాలని కోరుతూ ఉదయ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు మధ్యంతర రక్షణ కల్పించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. మరోవైపు, తాను పరారీలో లేనని, అనారోగ్యంతో ఉన్న తన నానమ్మను చూసేందుకు ఆంధ్రప్రదేశ్లోని ప్రకాశం జిల్లా ఊళ్లపాలెం గ్రామానికి వెళ్లానని ఉదయ్ రెడ్డి మీడియాకు తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని, విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో నమోదైన సెక్షన్లు, లభ్యమైన ఆధారాల ప్రకారం పారదర్శకంగా దర్యాప్తు జరుపుతామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. అన్ని కోణాల్లోనూ విచారణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కాగా, అంతర్గత విచారణలో ప్రాథమికంగా తప్పు తేలడంతో జాతీయ పోలీస్ అకాడమీ ఇప్పటికే ఉదయ్ కృష్ణారెడ్డిని శిక్షణ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

# నేరెళ్ల ఘటనపై కవిత క్షమాపణ

**బాధితులకు రూ. కోటి పరిహారం డిమాండ్**

**ఇటీవల మరణించిన బాధితుడు గోపాల్ కుటుంబాన్ని పరామర్శ**

**పాలక కుటుంబ సభ్యురాలిగా సిగ్గుతో తలదించుకుంటున్నానని వ్యాఖ్య**

**ఘటనకు బాధ్యులపై చర్యలు ఏవని రేవంత్, కేటీఆర్లను నిలదీత**



తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 2017 నాటి నేరెళ్ల ఘటనపై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఘటన పట్ల సిగ్గుతో తలదించుకుంటున్నానని పేర్కొంటూ, తెలంగాణ సమాజానికి ఆమె బహిరంగ క్షమాపణలు తెలియ జేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాడతానని ప్రకటించిన కవిత, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ. 1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు జరిగిన దాడిలో బాధితుడైన గంధం గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కవిత ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఇసుక అక్రమ రవాణాను నిరసించినందుకు నేరెళ్లలో జరిగిన దాష్టీకం తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన ఉదంతం. ఆనాడు పాలించిన కుటుంబ సభ్యురాలిగా ఈ ఘటన పట్ల సిగ్గుపడుతూ క్షమాపణలు కోరుతున్నాను" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. నేరెళ్ల ఘటన జరిగి ఏళ్లు గడుస్తున్నా, అందుకు కారకులైన పోలీసులు, ఇతర బాధ్యులకు ఎందుకు శిక్షలు పడలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీ నేత బండి సంజయ్, బీఆర్ఎస్ నేత కేటీఆర్లను ఆమె నిలదీశారు. బాధితుల పేరు చెప్పి ఓట్లు పొందిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించారని విమర్శించారు. బాధితులకు న్యాయం చేకూర్చేందుకు ఎస్సీ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని, లేనిపక్షంలో సీఎంవో లేదా అసెంబ్లీ ఎదుట ధర్నాకు దిగుతామని కవిత హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చిన ఆమె, కేటీఆర్ సైతం బాధ్యతగా బాధితుల పిల్లల చదువుల ఖర్చును భరించాలని కోరారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com